


2లో

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 29 మంగళవారం సంపుటి : 29 సంచిక : 173

# సింగపూర్ లో సీఎం చంద్రబాబు రెండో రోజు బిజీ బిజీ



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ, మానవ వనరులు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని మంత్రి టాన్ సీ లాంగ్ కుసీఎం స్పష్టం చేశారు.సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని సీఎం చంద్రబాబు తెలిపారు. నవంబరులో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం కోరారు. సింగపూర్ ను చూసే హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం తెలిపారు.మానవ వనరులు,సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నాలెడ్జి ఎకానమీలో ఏపీకి చెందిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పనిచేస్తున్నారని సీఎం తెలిపారు.గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్ లు,పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు.డేటా సెంటర్ల ఏర్పాటు లోనూ సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమన్న సీఎం చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్ రంగంలో 2లో


## బాధితులకు తక్షణ న్యాయం అందించడమే మా లక్ష్యం




– జిల్లా ఎస్పీ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (జూలై 28): ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ దామోదర్,పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదు దారులు సమస్యల గురించి జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు.పోలీస్ అధికారులు ఫిర్యాదు దారులతో ముఖాముఖీ గా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే 2లో

## వైకాపా నాయకుల పై మండిపడిన మంత్రి డోలా




– 83 మంది లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి స్వామి

అగ్ని న్యూస్, ఒంగోలు (జూలై 28): ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైకాపా, బ్లూ మీడియా అదే పనిగా విషం చిమ్ముతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా.బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు.టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మంత్రిస్వామి పంపిణీ చేశారు. కొండేపి నియోజకవర్గం లోని 83 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్తో పేదల ప్రాణాలు కాపాడుతున్నారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తూ పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు. ప్రజలకు మంచి చేస్తున్న మా ప్రభుత్వంపై వైకాపా,బ్లూ మీడియా విషం చిమ్ముతోంది అని దుయ్యబట్టారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మేం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంటే బ్లూ మీడియా పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టల్లకు మరమ్మతులు చేస్తున్నాం అని అన్నారు. 80 శాతం 2లో

## కలెక్టర్ చేతుల మీదుగా ఫుల్ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్,ఒంగోలు (జూలై 28): మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వివాహం చేసుకోబోయే జంటలకు వివాహం తర్వాత ఎదుర్కోబోయే పరిస్థితుల గురించి,ఆర్థిక విషయాల గురించి, ఒకరినొకరు అర్థం చేసుకునే అంశాల గురించి వైవాహిక జీవితంలో ఎదుర్కోవాల్సిన సమస్యలు వాటికి పరిష్కారాలు, పిల్లల పెంపకం వంటి అంశాలను గురించి చర్చించి ఏక అభిప్రాయం కు వొచ్చే విధంగా చెయ్యటం అని అన్నారు. దీనివల్ల వివాహం అయినా తరువాత వొచ్చే ఇబ్బందులను సులభం గా పరిష్కరించు కోవచ్చని,విడాకులు తీసుకొనే జంటల సంఖ్యను తగ్గించొచ్చు అని,సంతోషకరమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడడానికి అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి గోపాల కృష్ణ, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సువర్ణ డిఆర్ఓ ఓబులేష్,ఇతర అధికారులు, సఖీ అడ్మిన్ జ్యోతి సుప్రియ,, పిఎఫ్ఓ గౌతమీ, లాయర్ స్పందన, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ లో సీఎం చంద్రబాబు రెండో రోజు బిజి బిజి

మొదటి పేజీ తరువాయి ...

సింగపూర్ బలంగా ఉందని..ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం ఎగంగా జరుగుతోందని,పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటం లో సింగపూర్ సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. గతంలో హైదరాబాద్ వచ్చాని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి తెలిపారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో , సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని , అలాగే గృహ నిర్మాణ రంగంలోనూ ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తెలిపారు.ఈ సమావేశానికి మంత్రి నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## బాధితులకు తక్షణ న్యాయం అందించడమే మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి ...

చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, చీటింగ్,జాబ్ ఫ్రాడ్, ఎక్కువగా భూ వివాదాలు,ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో కొన్ని...తన వ్యవసాయ పనుల నిమిత్తం పాత ట్రాక్టర్ అవసరమయ్యే పలుచోట్ల తిరుగుతూఉన్న సమయంలో, కడప జిల్లా, దువ్వూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి తన వద్ద పాత ట్రాక్టర్ ఉందని రూ. 1,80,000 తీసుకున్నాడు. మూడు నెలలు గడిచిన తర్వాత ట్రాక్టర్ కు సంబంధించిన వ్యక్తి నాపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని, తనకు ట్రాక్టర్ లేదా డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడని, దర్శి మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. తన కుమారుడికి మున్సిపాలిటీలో ఉద్యోగం మరియు ఇల్లు ఇప్పిస్తానని చెప్పి, గిద్దలూరు కు చెందిన వ్యక్తి తన వద్ద నుంచి రూ 5,50,000 తీసుకొని, ఉద్యోగం లేదా ఇల్లు ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్నారని, గిద్దలూరు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్,ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు,సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## వైకాపా నాయకుల పై మండిపడిన మంత్రి డోలా

మొదటి పేజీ తరువాయి ...

పనులు పూర్తయ్యాయి. వైకాపా హయాంలో హాస్టళ్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులిచ్చిన పాపానపోలేదు. గత 5 ఏళ్ల లో ఒక్కరోజైనా జగన్ విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించాడా? హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలన్న ఆలోచన జగన్ కి ఎందుకు రాలేదు? మేం విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నాం. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ ఇవ్వనున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా కొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం అని ,గత విద్యా సంవత్సరంలో అనారోగ్యానికి గురైన సుమారు 20 మందికి పైగా విద్యార్థులను ప్రత్యేక వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం అని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట వేస్తున్నాం. విద్యార్థులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే వైసిపి బ్లూ మీడియా అక్కసు వెళ్లగక్కుతోందని మంత్రి బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## దివీస్ ప్రాంగణ నియామకాలకు 25 మంది ఎంపిక




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై28): స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాలకు విశేష స్పందన లభించింది. 156 మంది ఆశావహులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఉదయం 8:30 గంటలకు శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రాంగణానికి చేరుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అన్నారు. నెల్లూరు, విజయవాడ, తిరుపతి, గుంటూరు, వినుకొండ, గిద్దలూరు, నంద్యాల, కర్నూల్ బేస్తవారిపేట,కంభం, ఒంగోలు, దోర్నాల నుండి ఈ నియామక ప్రక్రియకు హాజరు కావడం గొప్ప విషయం అని, బీ ఫార్మసీ, ఎంఎస్సీ, బీఎస్సీ, బీటెక్, ఐటి, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు ఈ జాబ్ డ్రైవ్ లో పాల్గొనడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ప్రిన్సిపాల్ డాక్టర్ కె మధుసూదన్ అన్నారు.కళాశాల ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో రసాయన శాస్త్ర విభాగం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఉద్యోగ నియామక ప్రక్రియకు భారీ స్పందన లభించడం పట్ల ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కే పవన్ కుమార్ మాట్లాడుతూ జాబ్ డ్రైవ్ విజయవంతం కావడంలో ప్రత్యేక పాత్ర పోషించిన రసాయన శాస్త్ర విభాగాధిపతి పి. శ్రీధర్ ఉపన్యాసకులు కె.సాయి లకు తెలుగు ఉపన్యాసకులు డి వినోద్ వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసిన అధ్యాపక అధ్యాపకేతర మిత్రులకు శ్రీ సాధన డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.దివీస్ సంస్థ హెచ్ఆర్ రిక్రూటర్ కె రామకృష్ణ మాట్లాడుతూ రాత పరీక్ష ముఖాముఖి ద్వారా 25 మందిని ఎంపిక చేసినట్లు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటి ల అర్హత కలిగిన వారికి ప్రాంగణంలోనే నియామక పత్రాలు అందజేశామని మిగిలిన వారికి దివీస్ సంస్థ నుండి 40 రోజులలో నియామక ఉత్తర్వులు నేరుగా మెయిల్ ద్వారా గాని లేదా పోస్ట్ ద్వారా గాని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్ కప్పగంతుల మధుసూదన్ తో పాటు సెక్రటరీ కరస్పాండెంట్ డి.రాజగోపాల్ రెడ్డి,యం.వి కృష్ణా రెడ్డి,వి ఆర్ కె ప్రసాద్, డా. వెన్న కృష్ణారెడ్డి, జి ఎల్ రమేష్ బాబు వైస్ ప్రిన్సిపాల్ పి శ్రీధర్ కుమార్, క్యాంపస్ అండ్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శేషు కుమార్, రసాయనిక శాస్త్ర విభాగాధిపతి పి శ్రీధర్, ఉపన్యాసకులు కే సాయి, అకడమిక్ ఇన్చార్జి డా. పి ఆర్ కే ప్రసాద్, ఎంవి రాఘవేంద్ర అధ్యాపకులు అభినందించారు. వివిధ విభాగాల ఉపన్యాసకులు టి శ్రీకాంత్, పి సి హెచ్ మురళి, జి జె రిషి షారోన్, జి అనసూయ డి వినోద్ కార్యక్రమంలో సాంకేతిక సహకారం అందించారు.

## శుభ కార్యక్రమాలలో పాల్గొన్న జనసేన ఇంచార్జి కాశీనాథ్





అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 28): పట్టణం నందు పలు శుభ కార్యక్రమాలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, కందుల రోహిత్ రెడ్డి, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, బెల్లంకొండ గోపి, శివ సింగ్, జిల్లా ప్రోగామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకార ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల




అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై28): ఆగష్టు 4వ తేదీన గిద్దలూరు,కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం సందర్బంగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్య అతిధులుగా రానున్న నేపథ్యంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ లో బహిరంగ సభకు ఏర్పాట్లను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



అగ్నిన్యూస్,మార్కాపురం(జూలై28): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి సోమవారం మార్కాపురం నియోజక వర్గంలో గతంలో హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులు అందజేశారు.సహాయం అందుకున్న వారిలో తర్లుపాడు మండలం మేకల వారి పల్లి కి చెందిన చల్లా శ్రీనివాసులు 1,03,079 రూపాయలు,పొదిలి మండలం అన్నవరం కు చెందిన పులి బాలనాగిరెడ్డి కి 40,000 రూపాయలు, ఏలూరుకు చెందిన షేక్ ఇమ్రాన్ భాషకు 60,227 రూపాయలు,ఉప్పలపాడుకు చెందిన రాయపాటి రాజేంద్ర కుమార్ కు 1,20,000, ఉలవ నరసింహారావుకు 55,300 రూపాయలు, మొత్తం 3,78,606 రూపాయలు అందజేశారు.

## జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై28): సైన్స్ ను ప్రజలకు చేరువ చేసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్ అన్నారు. ఆదివారం సాయంత్రం మార్కాపురంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మార్కాపురం, తర్లుపాడు, పెద్దారవీడు మండలాల మహాసభలు జరిగాయి. మార్కాపురం డివిజన్ గౌరవాధ్యక్షులుగా ఎల్. వి. రెడ్డి, డివిజన్ సమతా కన్వీనర్ గా ఆర్ ఎం ఝాన్సీపాల్, మార్కాపురం టౌన్ గౌరవాధ్యక్షులుగా లఘుమారపు మురళీకృష్ణ,అధ్యక్షులుగా ఓబీనబోయిన రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా గుండాల ముక్తేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా మర్రిపూడి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గా కే మల్లికార్జున, మార్కాపురం పట్టణ సమతా కన్వీనర్ గా పి రాజమ్మ, యూత్ కన్వీనర్ గా వై. శివ, చెకుముకి సంబరాల కన్వీనర్ గా ఏనుగుల రవికుమార్, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. తర్లుపాడు అధ్యక్షులుగా ఆర్.విప్లవకుమార్, ప్రధానకారదర్శి పి కోటి మోహన్, పెద్దారవీడు మండల కన్వీనర్ గా కే. గౌతమ్ బాబులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆంగ్య కన్వీనర్ డాక్టర్ బి శరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి, సిఐటియు నాయకులు డీకేఎం రఫీ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఉదయగిరి వెంకట్రావు, ఎస్ ఎం డి రఫీ తదితరులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

29 మంగళవారం , జులై 2025

## పాఠశాల భవనం కావాలని..... ధర్నా





అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 28): పట్టణ పరిధిలోని సుందరయ్య కాలనీ నందు పాఠశాల భవనం లేక సుమారు 70 మంది విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాల భవనం నిర్మించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో గ్రామ ప్రజలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.

## ఆర్టీసీ బస్సులో చోరీలు .. ఒకరు అరెస్ట్



అగ్నిన్యూస్,ఒంగోలు(జులై28): ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారి బ్యాగులు, ల్యాప్ టాపులు చోరీ చేస్తున్న వ్యక్తిని ఒంగోలు 1వ టౌన్ సిఐ వై నాగరాజు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు కు చెందిన వీసా రమేష్ బాబు అనే వ్యక్తి రెండేళ్ళు గా ఒంగోలు బస్టాండు ప్రాంతంలో ఈ నేరాలకు పాల్పడుతున్నాడు. అతడి వద్ద నుంచి రూ.2.5 లక్షల విలువైన 10 ల్యాప్ టాపులు స్వాధీనం చేసుకున్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## ప్రకృతిని మింగేస్తున్న పరిశ్రమలు

- స్వచ్ఛందంగా పర్యావరణ పరిరక్షణ చేపట్టాలి
- వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి

అగ్నిన్యూస్,ఒంగోలు(జూలై28):మానవుడి ఆధునిక పోకడలు, సాంకేతిక అభివృద్ధి, రసాయన వ్యర్థ పరిశ్రమలు నేడు యావత్ ప్రకృతిని,పర్యావరణాన్ని మింగేస్తున్నాయని వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం ప్రపంచ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఇతరులపై ఆధార పడకుండా పర్యావరణ పరిరక్షణ మనకు మనమే చేపట్టాలని పిలుపు నిచ్చారు. నేడు క్రమేణా పరిశ్రమలు,వెంచర్లు పేరుతో వ్యవసాయ భూములు కనుమరుగు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగరాలు కాంక్రీట్ జంగల్ గా మారుతున్నాయి, అడవులు ఆక్రమణకు గురికా బడుతున్న పరిస్థితుల్లో జీవ వైవిధ్యం కోల్పోతున్నామనీ అన్నారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా వనం మనం కార్యక్రమంలో మొక్కలు నాటడం తోపాటు ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని ఆ దిశగా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## పి 4 లో భాగంగా ఇద్దరు పిల్లలు దత్తత తీసుకున్న రాజశేఖర్ రెడ్డి




అగ్నిన్యూస్,త్రిపురాంతకం (జూలై28):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి 4 పథకం బంగారు కుటుంబంలో భాగంగా త్రిపురాంతకం లోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న కావేరి భాయ్ 6 వ తరగతి, మానస బాయ్ 7 వ తరగతి ఇద్దరు పిల్లలను మండల విద్యా వనరుల శాఖ అధికారి తేలుకుట్ల రాజశేఖర్ రెడ్డి దత్తత తీసుకోవడం జరిగింది. వీరిద్దరికీ తల్లి తండ్రి ఇద్దరు లేరు, తండ్రి మొదట విడత కరోనాలో చనిపోగా తల్లి బ్లడ్ క్యాన్సర్ తో చనిపోవడం జరిగింది.. చిన్నమ్మాయి కావేరీ భాయికి అయితే తన తల్లి ఎలా చనిపోయిందో కూడా తెలియదంట,కనుక వీరిద్దరిని ఆయన దత్తత తీసుకొని (ఈరోజు) సోమవారం నుంచి వారికి వారికి కావలసిన కనీస అవసరాలను తీర్చే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇద్దరికీ రెండు జతల దుప్పట్లు, సబ్బులు కొబ్బరినూనె, షాంపు మొదలగు వస్తువులను అందజేశారు. భవిష్యత్తులో వారు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ వసుమతి దేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలు




జిల్లా సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూలై28):క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలుగా మారుతాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం ఆయన గిద్దలూరు పట్టణం లోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఉన్న ఖైదీల కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఖైదీలతో మాట్లాడుతూ క్షనికావేశంలో చేసిన తప్పిదాలే నేరాలుగా మారి శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. మనిషిలో మార్పు రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జైలు జీవితం తర్వాత మంచి పౌరులుగా మారాలన్నారు. ఒక వ్యక్తి జైలు జీవితం గడుపుతున్న కారణంగా ఆ కుటుంబ సభ్యులు ఎంతో బాధకు గురవుతారని ఆ కుటుంబం చిన్న భిన్నంగా మారెందుకు అవకాశం ఉందన్నారు. జైలు జీవితం గడిపిన వారి పట్ల సమాజం కూడా చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచనతో ఆవేశాలకు దూరంగా ఉంటూ ప్రశాంతత జీవనం గడపాలని సూచించారు. ఈ సందర్భంగా బేయిల్ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. అనంతరం ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను సరుకుల నాణ్యతను పరిశీలించారు. కొన్ని సరుకులు నాసిరకంగా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ యు లింగారెడ్డి, ప్యానల్ న్యాయవాది ఎన్. అహల్య, పారా లీగల్ వాలంటరీ మధుసూదన్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రామేశ్వరం కు ఆర్టీసీ స్పెషల్ బస్

అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 28): వచ్చే నెల 9వ తేదీ న మార్కాపురం నుండి రామేశ్వరం కు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం నరసింహులు తెలిపారు. ప్రయాణికులు మార్కాపురం బస్టాండ్ లో టికెట్స్ అడ్వాన్స్ గా తీసుకోవచ్చని ఆయన తెలిపారు. 7 రోజుల యాత్ర ఉంటుంది అని, రెండూ పూటలా టిఫిన్ ఒక్క పూట భోజనం 2 లీటర్లు మంచి నీళ్లు ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. మార్కాపురం నుండి బయలు దేరి కాణిపాకం, తిరుత్తణి,కంచి, శ్రీరంగం, జంబుకేశ్వరం,మదురై, కన్యాకుమారి, తిరుచెందూర్, రామేశ్వరం చేరుతుంది అని తెలిపారు. అక్కడ నుంచి త్రిపుర గుండం, అరుణాచలం (గిరి ప్రదక్షిణ), తో యాత్ర ముగించుకొని మార్కాపురం చేరుకుంటుంది అని అన్నారు. ఇందుకు గాను ఒక్కరికి 7500 రూపాయలు గా టిక్కెట్ ధర నిర్ణయించినట్లు డీఎం నరసింహులు తెలిపారు.




## హెచ్ఎం శ్రీదేవి కి నోటీసులు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై28): జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి కి, పాఠశాల విద్య ఆర్ జె డి సోమవారం నోటీసులు చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో జరిగిన అవకతవకలపై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి కి 150 గ్రాముల బియ్యం ఇవ్వాల్సి ఉంది. 1,000 మంది విద్యార్థులు ఉంటే 500 గుడ్లు ఇస్తున్నారని,బియ్యం గుడ్లు బయట అమ్ముతున్నట్లు హెచ్ఎం పై ఫిర్యాదులు వచ్చాయి.సబ్ కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.



# వైకాపా కార్యకర్తలకు బెయిల్ మంజూరు



అగ్ని న్యూస్,పొదిలి (జూలై 28):పొదిలి లో జరిగిన రాళ్ళ దాడి కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న వైసీపీ కార్యకర్తలకు బెయిల్ మంజూరు అయింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గత నెలలో పొదిలి లోని పొగాకు రైతులను పరామర్శించిన పర్యటనలో జరిగిన రాళ్ళ దాడి కేసులో దాదాపు నలభై రోజులకు పైగా జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా కార్యకర్తలకు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్తూ భరోసా ఇస్తూ, వెన్నంటి ఉండి బెయిల్ వచ్చేలా కృషి చేసిన వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి,మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు కు, వైసీపీ లీగల్ టీమ్ ఐ, వెంకటేశ్వర్లు,నగరికంటి శ్రీనివాసరావు,ధర్నాశి హరిబాబు, భూపన కాశయ్య,ధర్నాశి రామారావు లు చేసిన కృషికి , వైసీపీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపాయి.

# అనుమానాస్పద స్థితి లో వ్యక్తి మృతి



అగ్ని న్యూస్,తర్లుపాడు (జూలై 28): మండలంలోని కలుజువ్వలపాడు పంచాయితీ లో గల నవోదయ స్కూల్ సమీపంలో గల అడవిలో యువకుడు అనుమానస్పద స్థితిలో మృతిచెందారు సమాచారం తెలుసుకున్న ఏ ఎస్ ఐ నాగలక్ష్మి, తమ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు,పోస్ట్ మార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మండలం లోని రాగసముద్రం గ్రామానికి చెందిన బి విష్ణువర్ధన్ వయస్సు 35 సంవత్సరాలు గా తెలిపారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)